జీఓలను అమలు చేయాలి

కొయ్యలగూడెం: రజకుల వృత్తి చెరువుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓలను అమలు చేయాలని, పంచాయతీలు ఇష్టారాజ్యంగా లీజులు విధించడానికి అనుమతిలేదని రజక జనసంఘ జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య అన్నారు. సోమవారం కన్నాపురంలో జిల్లా రజకనేతలతో కలిసి పర్యటించారు.



జగన్‌ను మళ్లీ కోరుకుంటున్న జనం

ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

చింతలపూడి : ఈ ఏడాది కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల్లో విపరీతమైన మద్దతు పెరిగిందని వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు ఇంటి వద్ద పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అధ్యక్షతన సోమవారం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్నికలు 2027లో కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. పార్టీని ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని కోరారు. జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే వరకు విశ్రమించవద్దని అన్నారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో సువర్ణ యుగం చవిచూసిన ప్రజలు జగన్‌ని మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఏచిన్న సమస్య వచ్చినా తనదృష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. తొలుత మండలంలో పార్టీ పరిస్థితిపై కార్యకర్తలు, నాయకులతో చర్చించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు, మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు అలవాల ఖాదర్‌బాబురెడ్డి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కనమతరెడ్డి చండీప్రియ, నాయకులు తుమ్మూరి వెంకట్రామిరెడ్డి, తస్లాబత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కె.శివరామకృష్ణ, ఎ.వెంకట్రావు, ఎంపీటీసీ కె.రామారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎం ఇమ్మానియేలు, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, నరుకుళ్ల రవీంద్ర, రామరాజు నాయక్, బి.చెంచమ రాజు, ఆర్ వెంటేశ్వరరావు, ఎండీ జిలాని, ఎండీ రఫూఫ్, శివరామకృష్ణ, కాన్వెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

కూటమి ప్రభుత్వ అరాచక పాలన

ద్వారకాతిరుమల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనను సాగిస్తోందని వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ మేధావుల ఫోరం అధ్యక్షుడు పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు అన్నారు. మీడియాపై కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుపై ఆయన సోమవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న సాక్షి మీడియాను నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల సాక్షి కార్యాలయాలపై, మీడియా ప్రతినిధులపై దాడులు జరిగాయని గుర్తుచేశారు.

ఎస్సీలకు చదువును దూరం చేయొద్దు

ద్వారకాతిరుమల: విద్యార్థులకు పాఠశాలను దూరం చేయడం దుర్మార్గమని మండలంలోని దొరసానిపాడు గ్రామ సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు అన్నా రు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి 6, 7, 8 తరగతులను తొలగించడంపై పలువురు గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ సిద్ధి రాజు, పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు బొండాడ వెంకన్నబాబుతో కలిసి సోమవారం పాఠశాలలో ఎంఈఓ పరసా వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. కూటమి నాయకుల నిర్ణయం వల్ల ప్రస్తుతం విద్యార్థులు 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న ద్వారకాతిరుమలలోని పాఠశాలకు ఎంతో శ్రమించి వెళుతున్నారని, పాఠశాలలోనే 6, 7, 8 తరగతులను కొనసాగించాలని కోరా రు. ఉప సర్పంచ్ మంచెం మోహన్, మట్టా వెంకట్రావు, షేక్ అన్సారి బాషా, పాడేటి అవినాష్, దిర్శిపాం సురేష్, మహేష్, కాసెం శ్రీను పాల్గొన్నారు.

నేడు ఘనంగా వైఎస్సార్ జయంతి

జంగారెడ్డిగూడెం : వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కమిటీ అధ్వర్యంలో దివంగత నేత వైఎస్సార్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్త (నాని), ఓరుగంటి నాగేంద్రులు తెలిపారు. స్థానిక గంగానమ్మ గుడి సెంటర్‌లో ఉన్న కాంస్య విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, వృద్ధులు, పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.


నాగేంద్రను అభినందిస్తున్న నాయకులు

నాగేంద్రను అభినందన : పార్టీ జంగారెడ్డిగూడెం మండలాధ్యక్షులు నాగేంద్రను మంగిశెట్టిగూడెంలోని ఆయన నివాసం వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో ఎ.పోలవరం సర్పంచ్ బుద్దాలరాజు, ఎంపీటీసీ మరిడియ్య, రామారావు, పార్టీ గ్రామాధ్యక్షుడు నాగరాజు, బండారు సూరిబాబు, వేగవరం పార్టీ గ్రామాధ్యక్షులు నులకాని సూర్యచంద్రం, మార్ని ప్రసాద్, రవి, చంద్రం పాల్గొన్నారు.

నేడు లింగపాలెంలో..

లింగపాలెం: లింగపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం 9:30 గంటలకు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుక నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్నపనేని శాంతారావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు, సీనియర్ నాయకులు బీవీఎస్ రెడ్డి, పాల్గొంటారని పేర్కొన్నారు.